ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 27.08.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. యువత క్రీడలు సామాజిక అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, క్రీడలను కేవలం అదనపు కార్యకలాపంగా కాకుండా దేశ నిర్మాణానికి ముఖ్య సాధనంగా ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

2. దేశం గర్వించేలా రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

3. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

4. రాష్ట్రంలో భూభారతి చట్టం పేరుతో గందరగోళం నెలకొందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు ఆరోపించారు.

5. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు పిడుగులతో కూడిన వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

-----------------------------

**కిషన్ రెడ్డి**

యువత క్రీడలు సామాజిక అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, క్రీడలను కేవలం అదనపు కార్యకలాపంగా కాకుండా దేశ నిర్మాణానికి ముఖ్య సాధనంగా ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్

లాంగ్వేజెస్ యూనివర్సిటీ (EFLU) ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన క్రీడా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. 2036లో జరిగే కామన్ వెల్త్ క్రీడలకు భారత్ ఆథిత్యం ఇస్తుందని చెప్పారు. ఇది తర్వాత నిర్వహించే ఒలింపిక్ క్రీడలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఒలింపిక్స్ కోసం విశ్వ విద్యాలయాలు, కళాశాలలు సన్నహాలు చేయాలని ఆయన సూచించారు. ఒకప్పుడు క్రీడలు చదువులో భాగంగా ఉండేవని కానీ, ప్రస్తుతం అవి దేశ అభ్యున్నతికి సూచీలుగా మారాయని అన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా తమ ప్రభుత్వం క్రీడల బడ్జెట్ ను 1,000 కోట్ల రూపాయలగా నుంచి 5,000 కోట్లకు పెంచిందని చెప్పారు. ఖేలో ఇండియా డైలాగ్ లో ప్రధానమంత్రి ఇచ్చిన సందేశం క్రీడాకాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి విద్యార్థులతో కలిసి నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేసారు. EFLU వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. నాగరాజు, రిజిస్ట్రార్ సినీ మంచాల, PIB అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, క్రీడా ప్రముఖులు జె.జె. శోభ, శ్రియాన్షి బలిశెట్టి, శ్రీజా జాదవ్ తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

**MSM / PTC-HYD**

-----------------------------------

సీఎం...క్రీడా ఒప్పందం

దేశం గర్వించేలా రాష్టంలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని కుదుర్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అందులో భాగంగానే రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ తదితర రంగాల్లో ఈ భాగస్వామ్యం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గతంలో తమ కొరియా పర్యటన సందర్భంగా ఉన్నతస్థాయి బృందంతో జరిపిన చర్చల మేరకు ఈ ఒప్పందం కుదరిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువక్రీడాకారులకు ప్రపంచ చేరువ చేసేందుకు ఈ ఒప్పందం అంశాలు ఉపకరిస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

డెస్క్

----------------------------

సీఎం...మీరాలం

హైదరాబాద్ లోని మీరాలం చెరువును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.పనుల పురోగతిని అధికారులు ఫొటో ప్రదర్శన ద్వారా ఆయనకు వివరించారు. నిర్ణీత గడువలోగా బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పీటీసీ...హైదరాబాద్

-------------------------

భట్టి-పెట్టుబడులు

వచ్చేడిసెంబర్ లో హైదరాబాద్ లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2026..ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో నిర్వహించే సదస్సు కోసం ఏర్పాట్లను పటిష్టంగా చేయాలని, రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేలా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సదస్సు నిర్వహణలో భాగంగా ప్రజాభవన్ లో వెంటనే వార్ రూం ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఆ సదస్సు ఏర్పాట్లపై మంత్రి వర్గం ఉపసంఘంతో ఆయన నిన్న సమీక్షించారు.

డెస్క్

-----------------------------

ఆయిల్ పామ్

రాష్ట్రంలోఆయిల్ పామ్ సాగు విస్తరణకు సంకల్పించినట్లు, వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని పౌరసరఫరాల శాఖమంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 3.12 లక్ష ఎకరాలనులన నుంచి మరో 21 వేల 240

ఎకరాలకు విస్తరిస్తామని తెలిపారు. ప్రధానంగా సూర్యాపేట,ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో ఆయిల్ పామ్ కారిడార్ కు ప్రణాళికలుసిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

డెస్క్

----------------------------

బీజేపీ-భూభారతి

రాష్ట్రంలో భూభారతి చట్టం పేరుతో గందరగోళం నెలకొందని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. ప్రైవేట్ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం ద్వారా వాటిని విక్రయించి రాష్ట్ర ఖజనా నింపుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు.హైదారబాద్ లో ఆయన నిన్న విలేకరులతో మాట్లాడుతూ,హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లో 60 నుంచి 70 మంది ప్రజలు 22ఏ సమస్యతో నష్టపోతున్నారని అన్నారు. ఈవ్యవహారంపై హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

డెస్క్

----------------------------

పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారుల ఎంపికను వచ్చే నెల 15నాటికి పూర్తి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి 185 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం వాటాగా రావలసిన నిధుల విడుదలలో జాప్యం అవుతోందని, అయినా, రాష్ట్ర ప్రభుత్వం చివరి బిల్లుల చెల్లింపు వరకు చెల్లిస్తుందని ఆయన తెలిపారు.

డెస్క్

----------------------------

ఓటర్ల సవరణ-గ్రామసభలు ..లీడ్

రాష్ట్రం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా అభ్యంతరాలు విజ్ఞాపనలు స్వీకరించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు గ్రామసభలు ప్రారంభమయ్యాయి. . ఓటర్ల జాబితాలను ప్రకటిస్తున్నారు. జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

గ్రామసభలు-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లాలోని 15 మండలాలు రెండు మున్సిపాలిటీలకు గ్రామసభల కోసం ప్రత్యేకంగా సూపర్వైజర్లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ తో పాటు, జిల్లా కలెక్టర్ హరిత తదితరులు పలుచోట్ల గ్రామసభల్లో హాజరవుతున్నారు.

పీటీసి...ఆసిఫాబాద్

------------------------------

వనమహోత్సవం లీడ్

రాష్ట్ర వ్యాప్తంగా ఆ రోజు వనమహోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మొక్కలు నాటడం, చెట్ల పెంపకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వనమహోత్సవం-ఖమ్మం

పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా క్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితికి వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కారణమన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు చెట్లే ప్రధాన జీవనాధారమని, .నాటిన ప్రతి మొక్క చెట్టుగా మారే వరకు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు దత్తత తీసుకుని సంరక్షించాలని సూచించారు.

పీటీసీ....ఖమ్మం

----------------------------

వన మహోత్సవం-యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా  తుర్కపల్లి మండలం తిరుమలాపురంలో ఈరోజు వన మహోత్సవం సందర్భంగా  రాష్ట్ర  ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,  మొక్కలు నాటడంతో పాటు అవి పెరిగే వరకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని పిలుపునిచ్చారు.

పీటీసీ...యాదాద్రి భువనగిరి

--------------------------

సాగర్   నీరు విడుదల

నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల నుంచి రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలో ప్రస్తుతం  నీటి మట్టం 537అడుగులుగా నమోదైందని, కుడికాలువ ద్వారా 6,041 క్యూసెక్కులు, ఎడమ. కాలువ నుంచి 2,067 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ మల్లికార్జునరావు తెలిపారు.

**PTC, khammam**

-------------------------------

వాతావరణం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో  ఈ రోజు పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. కరీంనగర్,  వరంగల్,ములుగు, భద్రాద్రి, కామారెడ్డి,  ఉమ్మడి మహబూబ్ నగర్,  మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు రెడ్ ఎలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

డెస్క్

----------------------------

నటుడు నారాయణరావు కన్నుమూత

ప్రముఖ నటుడు,నిర్మాత జీవి నారాయణరావు కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. బాలచందర్ దర్శకత్వంలో 'అంతులేని కథ' చిత్రంతో వెండి తెరకు పరిచయమై వందకు పైగా చిత్రాలలో నటించారు.

డెస్క్

-----------------------------

**AP- ROAD ACCIDENT**

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట జాతీయ రహదారిపై ఈరోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, మరో పది మంది గాయపడ్డారు. విజయవాడ నుండి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ బస్సు, ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారంతా పేలూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలని, వారు పని నిమిత్తం ప్రయాణిస్తున్నట్లు వెల్లడించారు.

గాయపడిన వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.

**NSD**

---------------------------

సైన్స్ ల్యాబులు

జనగామ జిల్లాలోని రఘునాథపల్లి, నర్మెట్ట, కొండకండ్ల, చెన్నూరు పాఠశాలల్లో సైన్స్ ల్యాబుల ఏర్పాటు కోసం ప్రభుత్వం కోటి 4 లక్షల రూపాయలు మంజూరు చేసిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెప్పారు. ఈ నిధులతో ఫర్నీచర్, ప్రయోగ పరికరాలు, తదితర వనరులు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

పిటిసి- జనగామ

----------------------------

పింఛను దరఖాస్తులు

ఆసిఫాబాద్ జిల్లాలో చేయూత పింఛన్ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 31 వ తేదీ లోగా ఆయా పురపాలక సంఘాల కార్యాలయాల్లో, ఎంపిడీవో  కార్యాలయాల్లో నిర్ణీత దరఖాస్తులను అందచేయాలని సూచించారు.

పిటిసి-ఆసిఫాబాద్

----------------------------

స్కాలర్ షిప్

ఆసిఫాబాద్ జిల్లాలో అర్హత కల గిరిజన విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లు మంజూరుకు దరఖాస్తులు కోరుతున్నట్టు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కస్తూరిబా బాలికల విద్యాలయాలు, జిల్లా, మండల పరిషత్ ల పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పిటిసి – ఆసిఫాబాద్

---------------------------------